# సంస్కరణల రథసారథి పి.వి.

జైరాం రమేశ్

అనువాదం

ఎ. కృష్ణారావు

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | *1991 జూన్, ఆగస్టుల మధ్య ముఖ్యమైన తేదీలు, ఘటనలు* | *ix* |
| 1. | నరసింహారావు ప్రవేశం | 1 |
| 2. | 1991 ప్రథమార్ధంలో ఆర్థిక సంక్షోభం | 13 |
| 3. | ఆర్థికమంత్రిగా మన్మోహన్ తప్ప మరెవరు? | 23 |
| 4. | ధరల తగ్గింపుపై వివాదం | 32 |
| 5. | ఐఎంఎఫ్‌లో మా మనిషికి సంక్షిప్తసందేశం | 36 |
| 6. | రూపాయి విలువ తగ్గింపు యాతన | 41 |
| 7. | బంగారం అమ్మకాల వివాదం | 51 |
| 8. | జ్ఞాపకాల్లో రుణాల ఎగవేత మార్గం | 57 |
| 9. | ప్రకటనలు– కుడి, ఎడమ | 61 |
| 10. | ప్రధానమంత్రికి జ్యోతిబసు లేఖ | 69 |
| 11. | చిదంబరం సత్వర చర్యలు | 72 |
| 12. | ప్రధానమంత్రి జులై 9 ప్రసంగం – ఆసక్తికర సందర్భం | 77 |
| 13. | సంస్కృతం తెలిసిన ప్రధానమంత్రి | 83 |
| 14. | కె.ఎన్. రాజు ఇంటర్వ్యూ | 86 |
| 15. | పారిశ్రామిక విధాన సంస్కరణల నాటకం | 88 |
| 16. | జులై 24 బడ్జెట్ –డా. సింగ్‌కు ఆటవిడుపు | 123 |

| | | |
|---|---|---|
| 17. | ఆర్థిక మంత్రి తొలి సమీక్ష | 133 |
| 18. | గోర్బచేవ్‌పై ప్రధానమంత్రి పప్పులో కాలు | 139 |
| 19. | 1991 ఆగస్టు చివరి వారం | 145 |
| 20. | అంతే.. | 150 |
| చివరి మాట | | 158 |
| కృతజ్ఞతలు | | 175 |
| అనుబంధాలు | | 177 |

# 1991 జూన్, ఆగస్టుల మధ్య ముఖ్యమైన తేదీలు, ఘటనలు

1. 20 జూన్ — కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సిపిపి)నేతగా నరసింహారావు ఎన్నిక
2. జూన్ 21
   - ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు
   - మంత్రుల ప్రమాణస్వీకారం– ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్
   - జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని
3. 22 జూన్ — శాఖల ప్రకటన. ఆర్థికమంత్రిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన డా. మన్మోహన్ సింగ్
4. జూన్ 23
   - ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఎ.ఎన్. వర్మ నియామకం
   - ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్‌గా ప్రణబ్ ముఖర్జీ నియామకం
5. జూన్ 25 — ధరల తగ్గింపుపై ఆర్థికమంత్రి సృష్టించిన వివాదం
6. జూన్ 26 — ప్రతిపక్ష నేతలతో ప్రధానమంత్రి భేటీ
7. జూన్ 27
   - అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)కు రచయిత ఫాక్స్
   - ప్రతిపక్షనేతలతో ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి సమావేశం
8. జులై 1
   - తొలి దశ రూపాయి విలువ తగ్గింపు
   - కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం
   - నలుగురు ఆర్థిక నిర్వహణాధికారుల ప్రకటన
9. జులై 3
   - రెండవ దశ రూపాయి విలువ తగ్గింపు

10. జులై 4
- తొలి వర్తక విధాన ప్యాకేజి
- రెండవసారి బంగారం బదిలీ
- ఐఎంఎఫ్‌కు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ప్రత్యామ్నాయాల ప్రకటన

11. జులై 7
- మూడవసారి బంగారు బదిలీ
- హైదరాబాద్‌లో ప్రధానమంత్రి పత్రికా సమావేశం–ఆర్థిక మంత్రిపై విమర్శలు

12. జులై 8 — 35 మంది ఆర్థిక వేత్తల ప్రకటన

13. జులై 9
- సిపిపి సమావేశం ( ప్రధానమంత్రి ప్రసంగం)
- జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగం
- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రి లేఖ

14. జులై 11 — నాల్గవ సారి బంగారం బదిలీ

15. జులై 12 — లోక్‌సభలో విశ్వాసపరీక్షనెదుర్కొన్న ప్రధానమంత్రి

16. జులై 12 — లోక్‌సభలో విశ్వాసపరీక్షలో నెగ్గిన ప్రధానమంత్రి

17. జులై 18 — అయిదవసారి బంగారం బదిలీ

18. జులై 19 — నూతన పారిశ్రామిక విధానాన్ని చర్చించిన కేబినెట్ సమావేశం

19. జులై 20 — నూతన పారిశ్రామిక విధానాన్ని చర్చించిన మంత్రుల బృందం

20. జులై 23
- నూతన పారిశ్రామిక విధానాన్ని ఆమోదించేందుకు సమావేశమైన కేబినెట్
- నూతన పారిశ్రామిక విధానాన్ని ఆమోదించేందుకు కేంద్ర మంత్రిమండలి సమావేశం
- 1991–92కు బడ్జెట్ సమర్పణ

21. జులై 24
- లోక్‌సభలో నూతన పారిశ్రామిక విధానాన్ని సమర్పించిన పి.జె. కురియన్
- 1991–92 బడ్జెట్ సమర్పణ

| | | |
|---|---|---|
| 22. | ఆగస్టు 1 | బడ్జెట్‌పై సిపిపి సమావేశం (ప్రధానమంత్రి అధ్యక్షతన) |
| 23. | ఆగస్టు 3 | బడ్జెట్‌పై సిపిపి సమావేశం (ప్రధానమంత్రి అధ్యక్షతన) |
| 24. | ఆగస్టు 6 | లోక్‌సభలో చిన్న పరిశ్రమలకు ప్యాకేజీని ప్రవేశపెట్టిన పి. కె. తుంగన్ |
| 25. | ఆగస్టు 10 | జ్యోతిబసుకు ప్రధానమంత్రి జవాబు |
| 26. | ఆగస్టు 13 | లోక్‌సభలో రెండవ వర్తక విధాన ప్యాకేజీని ప్రవేశపెట్టిన పి. చిదంబరం |
| 27. | ఆగస్టు 14 | ఆర్థిక వ్యవస్థపై నరసింహం కమిటీ ప్రకటన |
| 28. | ఆగస్టు 16 | ఆర్థికమంత్రి తొలి సమీక్ష |
| 29. | ఆగస్టు 17 | • పూర్తి స్థాయిలో ప్రణాళికా సంఘం పునర్వ్యవస్థీకరణ<br>• కార్మిక సంఘాల నేతల్ని కలిసిన ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి |
| 30. | ఆగస్టు 19 | గోర్బచేవ్‌పై ప్రధానమంత్రి వ్యాఖ్యలు |
| 31. | ఆగస్టు 26 | పారిశ్రామిక విధానంపై లోక్‌సభలో ప్రధానమంత్రి సమాధానం |
| 32. | ఆగస్టు 27 | • బడ్జెట్ (వ్యవసాయం)పై సిపిపి సమావేశం<br>• ఐఎంఎఫ్‌కు ఆర్థికమంత్రి లేఖ |
| 33. | ఆగస్టు 28 | బడ్జెట్ (వ్యవసాయం)పై సిపిపి సమావేశం |
| 34. | ఆగస్టు 29 | • బడ్జెట్ (వ్యవసాయం)పై సిపిపి సమావేశం<br>• పన్నుల సంస్కరణలపై చెల్లయ్య కమిటీ సిఫారసుల ప్రకటన |
| 35. | ఆగస్టు 31 | • మూడు జాతీయ పారిశ్రామిక సంఘాలతో ప్రధానమంత్రి సమావేశం<br>• కిసాన్ కాంగ్రెస్‌తో ప్రధానమంత్రి సమావేశం |

# 1

# నరసింహారావు ప్రవేశం

పివి నరసింహారావు తొలుత కాంగ్రెస్ అధ్యక్షుడుగా, తర్వాత ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన తొలిరోజుల్లో నేను ఒక కీలక స్థానంలో ఉన్నాను. భారత ఆర్థిక విధానం రూపురేఖలు మారుతున్న రోజులవి. 1991 జూన్ 3 నుంచి దాదాపు 90 రోజుల పాటు పారిశ్రామిక, వర్తక, ఆర్థిక విధానాల్లో జరిగిన బృహత్తర మార్పులకు నేను సాక్షిగా ఉన్నాను. వీటిలో కొన్ని మార్పుల విషయంలో, ప్రధానంగా పారిశ్రామిక మార్పుల రూపకల్పనలో నేను సహాయకుడి పాత్ర పోషించాను. ఈ పుస్తకం నా స్వంత జ్ఞాపకాలు, కొందరు కీలక పాత్రధారులతో సంభాషణలు, సులభంగా లభ్యం కాని పార్లమెంట్ చర్చలు[1] వంటి లిఖిత పూర్వక రికార్డులు, ఆధికారిక కథనాలపై ఆధారపడి రాసింది. సమకాలీన వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలు, నరసింహారావు రికార్డుల్లో ఇప్పటివరకు ప్రచురితం కాని డాక్యుమెంట్లు, కాంగ్రెస్ సమావేశాల మినిట్స్, ఆ కాలానికి సంబంధించి నా స్వంత వ్యక్తిగత నోట్స్ మొదలైనవి కూడా తోడ్పడ్డాయి. కనుక ఈ పుస్తకం 1991 జూన్, జులై, ఆగస్టు నెలల్లో అత్యంత క్రియాశీలకమైన రోజులకు సంబంధించి ఒక వ్యక్తిగత కథనమే కాక, ఒక పాత్రధారి, పరిశీలకుడి వివరణగా భావించవచ్చు. ఈ కాలంలోనే భారతఆర్థిక వ్యవస్థ సరళీకరణ, ప్రపంచీకరణకు సంబంధించి నాటకీయ చర్యలు తీసుకోవడం జరిగింది.[2]

ఖచ్చితంగా చెప్పాలంటే గతంలో కూడా సంస్కరణలు చేపట్టే ప్రయత్నాలు జరిగాయి. 1985-87లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నకాలంలో ప్రైవేట్ రంగాన్ని విస్తరించేందుకు అవసరమైన బృహత్తర చర్యలు తీసుకునేందుకు